ప్రజాశక్తి
గురువారం 10 జులై 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల





సార్వత్రిక సమ్మె సక్సెస్

- 'ప్రకాశం'లో 25 వేల మంది..
- 'బాపట్ల'లో 15 వేల మంది
- స్వచ్ఛందంగా సమ్మెలోకి..
- స్తంభించిన కార్యకలాపాలు..
- పట్టణాల్లో ర్యాలీలు, బహిరంగసభలు



సమ్మె సందర్భంగా ఒంగోలులో మూతపడిన ఎల్ఐసి కార్యాలయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగానూ, లేబర్ కోడ్స్ రద్దును నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల నేతృత్వంలో బుధవారం నాడు చేపట్టిన సార్వత్రిక సమ్మె ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విజయవంతమైంది. పట్టణాలు, మండల కేంద్రాల్లో ఉద్యోగులు, కార్మికులు ఎర్ర జెండాలు పట్టుకొని ర్యాలీ చేశారు. ధర్నాలు, ప్రదర్శనలు, కూడళ్లలో మానవహారాలు ఇలా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విధులు బహిష్కరించి ప్రకాశం జిల్లాలో సుమారు 25 వేల మందికి పైగా వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. కార్యకలాపాలు స్తంభించిపోయాయి. బ్యాంకింగ్, ▶ 2లో



సార్వత్రిక సమ్మె సందర్భంగా ఒంగోలులో భారీ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, ఉద్యోగులు, కార్మికులు



చీరాలలో సమ్మె సందర్భంగా చేపట్టిన ర్యాలీలో ఉద్యోగులు, కార్మికులు

సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ

8లో

మరో చోట ఇళ్లస్థలాలిస్తాం

2లో

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా కీలకం

ఎస్పీ తుషార్‌డూడీ 8లో



డ్రోన్లను ఎస్పీకి అందజేస్తున్న దాతలు

పొగాకు రైతులను ఆదుకొనేందుకు చర్యలు

- మార్గదర్శకాల ప్రకారం బేళ్లు తేవాలి
- రైతులకు సూచించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ


పొగాకు కొనుగోలు కేంద్రంలో పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-మద్దిపాడు, ఒంగోలు కలెక్టరేట్

పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ భరోసా ఇచ్చారు. బుధవారం మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ సందర్శించి.. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ఎన్ని క్వింటాళ్ల పొగాకు తెచ్చారు, షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేస్తున్నారా, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన పొగాకు బేళ్ళ నిల్వలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఎంత స్టోరేజ్ చేయవచ్చని కొనుగోలు అనంతరం రైతులకు నగదు చెల్లింపు ఎలా ఉంటుంది తదితర వివరాలతో పాటు పొగాకు కొనుగోలు విధానాన్ని మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 రోజుల నుండి గార్లపాడులోని కొనుగోలు కేంద్రంలో హెచ్‌డి బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 110 మంది పొగాకు రైతుల వద్ద నుండి రూ.3 కోట్ల విలువైన 360 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు ▶ 2లో

మరోచోట ఇళ్ల స్థలాలిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి.

ఇళ్లు కూల్చిన వారిలో అర్హులు ఉంటే మరోచోట ఇళ్ల స్థలాలు ఇస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పొదిలి పట్టణంలోని పొదిలి-ఒంగోలు ప్రధాన రహదారిలో బాప్టిస్ట్ పాలెం వద్ద ఉన్న వక్ఫ్ బోర్డు భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కోర్టు ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల బుధవారం అక్రమ కట్టడాలు కూల్చిన ప్రాంతాని పరిశీలించారు. అనంతరం ఆక్రమణ దారులతో మాట్లాడారు. ఆక్రమిత స్థలాలు వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆ భూములను స్వాధీనం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందువల్లే అధికారులు ఆ స్థలాల్లోని షెడ్లను తొలగించారన్నారు. ఇల్లు కూల్చివేసిన వారిలో అర్హులైన వారికి త్వరలోనే మరో చోట ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. చేపల మార్కెట్ వ్యాపారం చేసుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు మత్స్యకార మహిళలు ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యేట్య చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ చట్టరీత్యా నేరమన్నారు. అన్యాయంగా తమ కట్టడాలను కూల్చి వేశారని తమకు న్యాయం చేయాలని ఆక్రమణదారులు కోరిక మేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. ఆక్రమణదారుల్లో ఇల్లు లేని వారిని గుర్తించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దారు కృష్ణారెడ్డి, పొదిలి సిఐ వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు సయ్యద్ ఇమాంస, ఆవులూరి యలమంద, వరికుంట్ల అనీల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల

పొగాకు రైతులను ఆదుకొనేందుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేశామన్నారు. సిఎం యాప్ లో పొగాకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్న తరువాత, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వారి వద్ద నుండి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు ను కొనుగోలు చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ నెల వరకు కొనుగోలు చేస్తామని, పొగాకు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గ్రేడింగ్ చేసుకొని బేళ్ళ తీసుకువస్తే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, మార్క్‌ఫెడ్ డిఎం హరికష్ణ, మద్దిపాడు తహశీల్దార్ ఆదిలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని వాలిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ రవికుమార్ మాట్లాడుతూ పంటల సాగుపై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూనిట్ కన్వీనర్ దేవి రెడ్డి రాజారామిరెడ్డి, టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కూరాకు బాల నారాయణ, ఆలా బసవయ్య, రాజు, సయ్యద్ ఖాసిం వలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దర్శి : మండల పరిధిలోని పొతకమూరు, తూర్పువీరాయపాలెం రైతు సేవా కేంద్రాల వద్ద పొలంపిలుస్తోంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఎ.బాలాజీనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఒ కె.రాధ మాట్లాడుతూ భూమి లేకుండా పంట పండిస్తున్న ప్రతి రైతు కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏ ఒక్కటి సబ్సిడీ రావాలన్న అన్నదాత సుఖీభవ రావాలన్న అందరికీ కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విఎఎలు దేవి, శంకరమ్మ, మనోహర్, రైతులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట : మండల పరిధిలోనిపిటి కాయగుల్ల కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఒ షేక్ అబ్దుల్ రఫీక్ రైతులు కొనుగోలు చేసే ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన రసీదులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది కొండారెడ్డి, సత్యనారాయణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని పాములపల్లి , కొత్తపల్లి గ్రామాల్లో ఎఒ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ పాముల వెంకట సుబ్బయ్య , వ్యవసాయశాఖ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు కాసిం, సుభాని. రైతులు పాల్గొన్నారు.

అర్ధవీడు : మండల పరిధిలోని బొల్లుపల్లి అచ్చంపేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ శివ గంగ ప్రసాద్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు ముందుగా పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేసి భూమిలో కలియ దున్నాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లుపల్లి ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ ఏడుకొండలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మీగడ ఓబుల్ రెడ్డికి నివాళి

ప్రజాశక్తి- పొదిలి

టిడిపి మండల అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి, గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్ రెడ్డి పితృవియోగం కలిగింది. వారి తండ్రి మీగడ చిన్న ఓబులరెడ్డి వయోభారంతో మంగళవారం రాత్రి మృతిచెందాడు. చిన్న ఓబుల్ రెడ్డి పార్థివ దేహాన్ని తహశీల్దారు కృష్ణారెడ్డి, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, ఆయన కుమారుడు కందుల రోహిత్ రెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, చినారికట్ల సొసైటీ మాజీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు.

పొగాకు కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి- తర్లుపాడు

పొగాకును ప్రభుత్వమే తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల నాయకుడు ఏరువ పాపిరెడ్డి కోరారు. ఈ మేరకు తహశీల్దారు కిషోర్ కుమార్‌కు బుధవారం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తర్లుపాడు ప్రాంతంలో రైతులు ఎక్కువగా తెల్ల,నల్ల బర్లీ పొగాకు సాగు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కనీసం మద్దతు ద్వారా క్వింటా రూ. 15 వేలు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. రైతులు పొగాకు బేళ్లను వేలం కేంద్రం వద్దకు తీసుకెళ్లితో అక్కడ కొనుగోలు చేయక పోవడంతో రవాణా ఖర్చులు భారమై రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పొగాకును కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షానికి పొలాల్లో, పాకల్లో ఉన్న పొగాకు తడిసి పొగాకు రంగు మారి పాడవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు దొడ్డ సుబ్బారెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, పిన్నిక ఆవులరాజు, వెన్నా రాజారామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.




తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వైపాలెం ఎఎంసి చైర్మన్ ఎస్‌టి జనరల్‌కు కేటాయింపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండు నెలల క్రింత టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు పేరు పార్టీ అధిష్టానం ప్రకటించింది. దీంతో చేకూరి సుబ్బారావుకు చైర్మన్ గిరి వరించిందని ఆయన అనూయులు సంబర పడ్డారు. కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల వారు చైర్మన్ పదవి కోసం చేకూరి సుబ్బారావు పేరు ప్రకటించకముందు పోటీ పడ్డారు. అధిష్టానం పెద్దలు జోక్యం చేసుకొని మొదట కమ్మ సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వారు చెప్పినట్లుగానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన చేకూరి సుబ్బారావు పేరును ప్రకటించారు. ఈ క్రమంలోనే చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసేందుకు సుబ్బారావు సమాయత్తమవుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా చైర్మన్ గిరిలో మార్పు జరిగినట్లుగా అధికారిక ప్రకటన వెలువడింది. చైర్మన్ గిరి ఎస్‌టి జనరల్‌కు కేటాయించారు.



ఒకరికి మోదం..ఒకరికి ఖేదం

చైర్మన్ పదవి ఎస్‌టి జనరల్‌కు కేటాయించడంతో సుబ్బారావు వర్గీయుల్లో తీవ్ర అసంతృప్తితో పాటు ఆందోళన నెలకొంది. చైర్మన్ పదవికి పేరు ప్రకటించినట్లే ప్రకటించి మార్పు చేయడం పట్ల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాధను జీర్ణించుకోలేకపోతున్నారు. ఎస్‌టి జనరల్‌గా ప్రకటించడంతో ఆ వర్గీయుల్లో ఆనందం నెలకొంది. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తమకు లభించిన మొదటి అవకాశంగా వారు భావిస్తున్నారు.

అయోమయంలో టిడిపి కార్యకర్తలు

చైర్మన్‌గా అభ్యర్థిగా చేకూరి సుబ్బారావును ప్రకటించి రెండు నెలలు గడవక ముందే అతని పేరు తొలగించి ఎస్‌టి జనరల్‌కు కేటాయించడంతో టిడిపి కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.ఇలా చేయడం పార్టీకి తీరని నష్టం జరిగే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

సార్వత్రిక సమ్మె సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

పోస్టల్, టెలికం, ఎల్‌ఐసీ రంగాలు పూర్తిగా స్తంభించాయి. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, మధ్యాహ్నభోజనం కార్మికులు, విఏఓలు, మున్సిపల్ కార్మికులు, పంచాయతీ కార్మికులు, వివిధ శాఖల్లో ఉన్న ఔట్‌సోర్సింగ్ కార్మికులు, చిన్నచిన్న ఉద్యోగులు, మెడికల్ రిప్రజెంట్లు, పెన్షన్లు.. ఇలా అనేక రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. గ్రానైట్ రంగంలోనూ కార్యకలాపాలు స్తంభించాయి. కార్మికులు పెద్దఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. గ్రోత్ సెంటర్‌లోనూ సమ్మె చేపట్టారు. జాతీయ కిసాన్‌మోర్చాతో పాటు రైతుసంఘాలు, వామపక్షాలు సమ్మెకు మద్దతు ప్రకటించాయి. జిల్లాకేంద్రంలో ర్యాలీలు నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. పట్టణంలో పలు ప్రాంతాల నుంచి ర్యాలీలు చేశారు. మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, వైపాలెం, దర్శి, చీమకుర్తి, కొండపి తదితర కేంద్రాలతో పాటు అన్ని మండల కేంద్రాల్లో సమ్మె నిర్వహించారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులు తమ సంఘాల బ్యానర్లు పట్టుకొని ప్రదర్శనలు చేపట్టారు. జిల్లాఅంతటా సమ్మె విజయవంతమైంది. సమ్మెకు సిఐటియు, ఏఐటియుసీ, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్‌టియు తదితర కార్మికసంఘాలు నాయకత్వం వహించాయి. వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న విధానాలను దుయ్యబట్టారు



అదృశ్యమైన బాలుడు (ఫైల్)

బాలుడి ఆచూకీ కోసం గాలింపు

ప్రజాశక్తి -కంభం రూరల్

మండల పరిధిలోని లింగోజిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి వచ్చే క్రమంలో ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. గ్రామ పరిసర ప్రాంతాలను ఇప్పటికే డ్రోన్ సాయంతో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. బంధువులను గ్రామ ప్రజలను సిఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు ప్రశ్నిస్తూ ఆరా తీశారు. మార్కాపురం డిఎస్‌పి నాగరాజు 10 బందాలతో బాలుడి ఆచూకీ కోసం జల్లెడ పడు తున్నారు. చిన్నారి తప్పిపోయాడా లేదా ఎవరైనా కిడ్నాప్ చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా బాలుడిని గుర్తిస్తే 91211 02184 సెల్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన

మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దామచర్ల సత్య



కొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-కొండపి

ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా కొండపి మండలంలోని గుర్రపడియ గ్రామంలో సత్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు సత్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్య నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప చేసేందేమి లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామంలో ఏన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఏడాది పాలనలో సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరాయని అందుకే తమది మంచి ప్రభుత్వమని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా తల్లికి వందనం, దీపం పథకం క్రింద నగదు పడకపోతే వెంటనే దరఖాస్తు చేసుకుంటే వారికి ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నమన్నారు. సైడు కాలువులలో పూడిక తీతలను, సైడు కాలువులు లేని చోట సైడు నిర్మాణాలు చేపడతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణ స్వామి, నరసారెడ్డి, వసంతరావు, కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, యూత్ నాయకులు అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరులో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు అచ్చాల రవి, తమ్మినేని సురేంద్రలు నిర్వహించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వివరించారు. పాలనపై అభిప్రాయాలను సేకరించి యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఏడాది పాలనలోనే సుపరిపాలన అందించి ప్రజల నుంచి ఆదరణ పొందడం జరిగిందన్నారు. సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్ సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెనుకబడిన కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ పాటికే కనిగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకోవటం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పట్టణాలతో పాటు గ్రామాలలో రహదారులను ఏర్పాటు చేయడం జరిగిందని మౌలిక వసతులు కల్పించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సేవలను అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉన్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అని తెలిపారు. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని తెలిపారు.

సిఎస్‌పురం: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని చెర్లోపల్లి, తుమ్మకుంట గ్రామాల్లో సుపరిపాలనలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. సిఎస్.పురంలోని ఒడియారాజు నగర్‌లో టిడిపి నాయకులు బత్తుల శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాలకొండయ్య, యూనిట్ ఇన్‌చార్జి బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, మన్నేపల్లి కార్తీక్, రామకష్ణంరాజు, డి.నాగరాజు, సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి, రమణమ్మ, అంకయ్య పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి-పుల్లలచెరువు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండారెడ్డి కోస్టాలులో బుధవారం చోటు చేసుకుంది. బాదితుల కథనం ప్రకారం.. కొండారెడ్డి కోస్టాలు గ్రామానికి చెందిన మునగాల శేషిరెడ్డి (65) అనే రైతు చౌటపాచర్ల గ్రామ సమీపంలో గల తన పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తీగలు తగిలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడు. మృతుని భార్య మునగాల సీతారావమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుంటలో పడి రైతు మృతి

ప్రజాశక్తి-కురిచేడు



మృతి చెందిన రోశయ్య

పొలం పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కుంటలో పడి ఊపిరాడక రైతు మృతి చెందిన సంఘటన కురిచేడు మండలంలోని అలవలపాడు గ్రామంలో జరిగింది. అందిన వివరాల మేంకు.. అలవలపాడు గ్రామానికి చెందిన కొరివి రోశయ్య(35) పనుల నిమిత్తం బుధవారం పొలానికి వెళ్లాడు. పొలంలోని కుంటలో నిండుగా నీరు ఉంది. పొలానికి నీరు పెట్టే క్రమంలో రోశయ్య ప్రమాదవశాత్తూ కుంటలో పడిపోయాడు. కుంటలోనే ఊపిరాడక మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-వెలిగండ్ల



మృతి చెందిన గేదె

వెలిగండ్ల మండలం తాడేవారిపల్లికి చెందిన సింగల్ రెడ్డి పుల్లారెడ్డికి చెందిన గేదె బుధవారం ఉదయం మేత కోసం పొలాల్లోకి వదిలారు. పొలాల్లో ట్రాన్స్‌ఫాం కిందికి ఉండటంతో గేదె తగిలి విద్యుత్తు షాక్‌తో మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితుడు సింగల్ రెడ్డి పుల్లారెడ్డి తెలిపారు.

సచివాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర ఆకస్మిక తనిఖీ

సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం



రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఇమ్మడి చెరువు సచివాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకే ఒక్కరు హాజరు కావడం, హాజరు పట్టికను పరిశీ లించగా సంతకాలు సరిగా లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటుపల్లి, ఇమ్మడి చెరువు రెండు సచివాలయ పరిధిలో బిఎల్వోల సమావేశానికి ఇద్దరు వెళ్లాల్సి ఉండగా నలుగురు ఎలా వెళ్తారని, సచివాల సిబ్బంది పనితీరు మార్చుకొని ప్రజలకు సేవలు అందించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ భాషాకు సూచించారు. ప్రతిరోజు సచివాలయాలను తనిఖీ చేయాల్సిన బాధ్యత ఎంపీడీవోదేనని, ఈ రకంగా ఉంటే ప్రజలకు ఎలా సేవ చేస్తారని ప్రశ్నించారు. మరలా ఇదేవిధంగా పునరావృతం అయితే శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈయన వెంట ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, టి.సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

ఇమ్మడిచెరువు ఉన్నత పాఠశాలలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినులకు బుధవారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ పాఠశాలకు ఎస్సీ హాస్టల్ మంజూరు అయిందని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.

గన్నవరం బ్రిడ్జి పరిశీలన

అనంతరం మండలంలోని గన్నవరం బ్రిడ్జిని పరిశీలించారు. రెండు కోట్ల 25 లక్షలతో బ్రిడ్జి పనులు చేపట్టగా నిర్మాణ పనులు నత్త నడక సాగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు సూచించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డి.ఎల్.డి.ఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి సంబంధించి ఆయా శాఖలకు సంబంధించి అధికారుల ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ తాసిల్దార్ పీ వెంకటేశ్వర్లు, ఎంఈఓ జై ప్రసాద్ రావు, ఏపీవో శ్రీనివాస నాయక్, ఏపీఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మారెళ్లలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పీసీపల్లి

మండలంలోని మారెళ్లలో పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించినట్లు డిప్యూటీ ఎంపీడీవో ఎస్.రాంప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మారెళ్లలో పర్యటించి వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. చెత్త వేస్తున్న కేంద్రాలను పరిశీలించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు. వీరి వెంట సర్పంచ్ పరిమి వెంకటరావు, గ్రామస్తులు ఉన్నారు.

పిటిఎంను ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి అన్నారు. స్థానిక వడ్డెపాలెం మోడల్ ప్రైమరీ పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం సందర్భంగా పాఠశాలల వద్ద తల్లి పేరుతో విద్యార్థుల చేత 2411 మొక్కలను నాటిస్తున్నట్లు చెప్పారు. నూతనంగా ఒకటో తరగతిలో చేరే విద్యార్థుల తల్లులకు కూడా ఈ పథకం కింద పదో తేదీన నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం ఖాదరున్నిసా బేగం, సిఆర్‌పి సతీష్ పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-పీసీపల్లి

పాఠశాలకు వంద మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని ఎస్సై జి.కోటయ్య తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని మురుగుమ్మి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో ఉన్న దుకాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.జయశంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎన్నికల హామీలపై నిలదీయండి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్



క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న దద్దాల

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ సుపరిపాలన పేరుతో గ్రామాలలో తిరుగుతున్న కూటమి నేతలను నిలదీయాలని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మోసం, వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని అన్నారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీకు సంబంధించి క్యూఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, వైయస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మన్నెపల్లి పెద్దన్న, అంబాల శేఖర్ రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బసివి శేఖర్, వేల్పుల నారాయణ, అటేలయ్య, మొరం మొరార్జీ, చీపి అంజి, మిరియం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నూతన కమిషనర్‌ను సత్కరిస్తున్న మేనేజర్ ప్రసాద్

కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పిల్లి కృష్ణమోహన్ రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపల్ నూతన కమిషనర్‌గా పిల్లి కృష్ణమోహన్ రెడ్డి బుధవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన అమరావతి సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై కనిగిరికి కమిషనర్‌గా రావడం జరిగింది. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనను మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఆర్ఐ ప్రదీప్, మున్సిపల్ సిబ్బంది పూర్ణిమల తోపాటు కనిగిరి పట్టణంలోని సచివాలయాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. నూతన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ మాట్లాడుతూ తాను కనిగిరి పట్టణానికి చెందిన వాడిని కాబట్టి కనిగిరిలో నెలకొన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని వాటి పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. వార్డులలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగుల మరియు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. కనిగిరిని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.



కుందుర్రు సొసైటీ చైర్మన్ కొప్పాక కొండలు

సొసైటీ చైర్మన్లకు అభినందనలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

నియోజకవర్గంలో 9 సొసైటీలకు చైర్మన్, సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. మండలంలోని పాత మాగులూరు సొసైటీ చైర్మన్‌గా ఆట్ల పెద్ద వెంకటరెడ్డి, సభ్యులు ధూళిపాళ్ల చలపతి, చల్లా ఏడుకొండలు, కుందుర్రు సొసైటీ చైర్మన్ కొప్పాక కొండలు, సభ్యులు నిడమానూరి నరసింహారావు, కొందేటి శ్రీనివాసరావు, కొమ్మాలపాడు సొసైటీ చైర్మన్‌గా షేక్ చెన్నుపల్లి సుభాని, సభ్యులు గాదె హనుమంతరావు నియమితులయ్యారు. కుందుర్రు గ్రామంలో ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్‌గా నియమితులైన కొప్పాక కొండలును శాలువాకప్పి అభినందనలు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తాము సొసైటీ చైర్మన్‌గా నియమితులైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ చైర్మన్‌గా 'స్వామి'

ప్రజాశక్తి - పంగులూరు



ఎ బ్రహ్మానంద స్వామి

మండలంలోని జాగర్లమూడి వారిపాలెం పిఎసిఎస్ చైర్మన్‌గా ముప్పవరం గ్రామానికి చెందిన అల్లంనేని బ్రహ్మానంద స్వామిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన గతంలో ముప్పవరం సర్పంచిగా, వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ఆయన నియామకంపట్ల పలువురు అభినందనలు తెలిపారు. పంగులూరు మండలంలో 8 సొసైటీలు ఉండగా వాటిలో జాగర్లమూడి వారిపాలెం సొసైటీకి మాత్రమే త్రిసభ్య కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా ఏడు సొసైటీలకు కమిటీలను ప్రకటించాల్సి ఉంది.



రికార్డులు పరిశీలిస్తున్న బత్తుల పద్మావతి

బాలల హక్కులు పర్యరక్షించాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

బాలల హక్కులు కాపాడుతూ విద్యను అందించాలని ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, యాజమాన్యంకు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల చేత పాఠశాలలో పనులు చేయించకూడదని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలో ఆర్‌టిఇ యాక్ట్ ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని చెప్పారు. పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఎంఇఒలు టియు మనోరంజని, జిసిడిఒ చారులత పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె స్వరూపరాణి బుధవారం తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సకాలంలో హాజరుకావాలని కోరారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పరిధిలోని అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

యజమానులకు లాభాలు తెచ్చేందుకే లేబర్ కోడ్స్

ఐఎల్‌టిడి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి



మాట్లాడుతున్న ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి

ప్రజాశక్తి - చీరాల

కార్మికులను బానిసలుగా మార్చి, హక్కులు హరించి కార్పొరేట్ కంపెనీల యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్టిడి కంపెనీ వర్కర్స్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. కార్మిక హక్కులు కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, టిఎన్టియుసి, ఐఎన్టియుసి, వైఎస్ఆర్టియు ఐక్యంగా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల సమ్మెతో ఐటిసి కంపెనీ మూతపడింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ మాట్లాడారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు కార్మిక ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు, గోసాల సుధాకర్, పఠాన్ కాలేషా, టిఎన్టియుసి నాయకులు కొమ్మన రామకృష్ణ, ఎస్‌కె అమీర్, ఐఎన్టియుసి నాయకులు బాబ్జి, వైఎస్ఆర్టియు నాయకులు ఎస్‌కె కాలేషా, దిట్ల ఆనందబాబు, బోయిన పోతురాజు, కుందుర్తి నీలాంబరం, నక్కల నాగరాజు, బోయిన వెంకటేశ్వర్లు, గొట్టిపాటి ఎడ్విన్, కోటి శ్రీను, కోటి సుధాకర్, సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు పాల్గొన్నారు.



వేమూరులో సమ్మె సందర్భంగా రాస్తారోకో దృశ్యం

వేమూరు : లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు కార్యదర్శి బి అగస్టీన్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే గేట్ సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పి బసవమ్మ, పద్మావతి, లత, వై చిన్ని కుమారి, వేమూరి విజయరాజు, జె కిషోర్, కొండయ్య, కె నాగేశ్వరావు, యోనాక్, మరియదాస్ పాల్గొన్నారు.



కొల్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె

కొల్లూరు : సార్వత్రిక సమ్మె సందర్భంగా తహశీల్దారు కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, ఎంఈఓ, గ్రోమోర్, శివాలయం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు, సిపిఎం కార్యదర్శి వెంకటరామయ్య, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మేదరమెట్లలో మాట్లాడుతున్న ఎం ఆంజనేయులు



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

భటప్రోలు : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద సమ్మె సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం సత్యనారాయణ, పి మనోజ్, దీపాల సత్యనారాయణ, జి నాగరాజు, యుటీఎఫ్ కార్యదర్శి మీ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

బాపట్ల : సార్వత్రిక సమ్మెకు ఆర్టీసీ సిబ్బంది సంఘీభావం తెలిపారు. స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో ఆర్టీసి ఆడిటర్ జి సత్యనారాయణ, మున్నంగి కుమార్ బ్యానర్లు ప్రదర్శిస్తూ సమ్మెకు సంఘీభావం తెలిపారు.



రేపల్లె పట్టణంలో కార్మికుల ప్రదర్శన

రేపల్లె : కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మె సందర్భంగా రేపల్లెలో కార్మికులు ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్టీయూ న్యూ కార్మిక సంఘాలు ఉమ్మడిగా బస్స్టాడు నుండి రింగ్ రోడ్డు వద్దకు భారీ ప్రదర్శన చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సీహెచ్ మణిలాల్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి శామ్యూల్, రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎం శోభారాణి మాట్లాడారు. ర్యాలీలో కె ఝాన్సీ, సి వాణి, పి బిక్షాలు, ఎం ఈశ్వరరావు, టి బుజ్జి, పి విజయ్, రాఘవ, కె ఆశీర్వాదం, కె రమేష్, జి వెంకటేశ్వరరావు, కె మాణిక్యరావు, ఎం సాయి, ఎస్‌కె కాలేషా పాల్గొన్నారు.



బల్లికురవలో మాట్లాడుతున్న సిహెచ్ గంగయ్య

బల్లికురవ : జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడారు. సమ్మె సందర్భంగా నిరసన ర్యాలి నిర్వహించారు. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు నాగమణి, శ్రీదేవి, వరలక్ష్మి, బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మేదరమెట్ల : సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఆశా, అంగనవాడి కార్యకర్తలు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో బి దశరథ, వై రవిబాబు, హనుమంతరావు, ఎస్ కోటేశ్వరరావు, ఎస్ లక్ష్మణరావు, ఎం రాజారావు, కె సురేష్, ఎం వైకుంఠం, అన్నపూర్ణ పాల్గొన్నారు.

కారంచేడు : సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం చేశారు. వివిధ శాఖల కార్మికులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. నిరసన ర్యాలి, ధర్నా, మానవ హారం నిర్మించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య మాట్లాడారు. యుటిఎఫ్ కార్యదర్శి భవనం శ్రీనివాసరెడ్డి, ఏడుకొండలు, సిఐటియు కార్యదర్శి జి అనిత, క్రీస్తు రాజ్యం, శ్రీలక్ష్మి, సఫియా, మేరెమ్మ, అనిత, ఆశ నాయకులు రాజకుమారి, రాణి, శాంతి, రోజా మంగమ్మ, బాబి, వెంకటేశ్వరరావు, గోపి, బాజీ వలి, రాజేష్, అంకమ్మ, వంశీ పాల్గొన్నారు.



కారంచేడులో కార్మికుల నిరసన



చుండూరు తహశీల్దారుకు అర్జీ ఇస్తున్న కృష్ణమోహన్



చిన్నగంజాంలో ధర్నా చేస్తున్న కార్మికులు

చిన్నగంజాం : సార్వత్రిక సమ్మె సందర్భంగా తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు సిఐటియు జిల్లా కార్యదర్శి జి ప్రతాప్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జివి రాంప్రసాదరెడ్డి, బి రాఘవులు, సిహెచ్ శ్రీను, పుల్లారావు, అనీల్, పి ఆదాము పాల్గొన్నారు.

చుండూరు : సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారుకు ప్రతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టీ కృష్ణ మోహన్, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



సంతమాగులూరులో సార్వత్రిక సమ్మలో కార్మికుల నిరసన

సంతమాగులూరు : సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడారు. సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్ వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం కార్యకర్తలు ఐసిడిఎస్, తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూతపడ్డాయి. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య, విజయ్ కుమార్, ఎఐటియుసి నాయకులు షేక్ ఖాదర్ భాష, మేకల రమణయ్య, చీదర్ల కొండయ్య పాల్గొన్నారు.

చెరుకుపల్లి : సార్వత్రిక సమ్మె సందర్భంగా సెంటర్లో మానవ హారం నిర్మించారు. సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ ఎ నారాయణరెడ్డి, చేనేత కార్మిక సంఘం నాయకులు మురళి, యూనియన్ నాయకులు సంతోషకుమారి, మల్లేశ్వరి, చైతన్య, మంగాదేవి, శిరీష, వాణి, కుమారి, శివకుమారి పాల్గొన్నారు.



చెరుకుపల్లిలో మానవహారంగా అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందే..

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి -చీమకుర్తి

కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక, రైతు, సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని దుయ్యబట్టారు. ఈ. కార్యక్రమంలో గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వీరాంజనేయులు, బొడ్డు ఓబులేసు, అప్పలనాయుడు, కనకరాజు, పుల్లయ్య, శంకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాటిబండ్ల పద్మ, పాలేటి ఏడుకొండలు, అంగన్‌వాడీ వర్కర్స్ సీనియర్ నాయకులు మాధవి, విజయ, శారద, ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు బిందె ఆంజనేయులు, నాగరాజు, కంకర ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుదాసు, వై.ప్రభుదాసు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నుగ్గు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శీలం ఆదినారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, నల్లూరి కష్ణయ్య, వత్తిదారుల సంఘం నాయకులు కొండయ్య, కెవిపిఎస్ మండల నాయకులు తొట్టెంపూడి రామారావు పాల్గొన్నారు.



యర్రగొండపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

పామూరు : కార్మికులు ఐక్యమై పోరాడితేనే హక్కులు సాధించుకోగలరని సిఐటియు జిల్లా మాజీ నాయకులు సయ్యద్ హనీఫ్ తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో షేక్ ఖాదర్ బాషా అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను పెట్టుబడ్డారులకు ధారాధత్వం చేస్తుందన్నారు. కార్మికులు జోలికి వస్తే ఎంతటి నాయకుడికైనా పుట్టగతులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ , ఆశ్యా, మధ్యాహ్న భోజనం, స్కూల్ స్వీపర్స్, ఆటో, టాటా మ్యాజిక్, టాక్సీ డ్రైవర్స్ యూనియన్, పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్, వాషర్ మెన్ సొసైటీ, ఆర్‌టిసి, పోస్టల్, రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



పామూరులో మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

పెద్దదోర్నాల : సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నటరాజ్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, పంచాయతీ, 104, 108, శానిటేషన్ విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు బొజ్జ వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు కొలుకులూరి కృష్ణయ్య, అంగన్‌వాడీ, ఆశా, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం. రఫీ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలు, ప్రైవేటీకరణ విధానాలు, నిబంధనల లోపాలతో కూడిన నూతన కార్మిక కోడ్స్ వల్ల దేశంలో శ్రమకారులకు భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు మల్లేశ్వరి, విజయలక్ష్మి, సుభాషిణి, పద్మావతి, ఆశా కార్యకర్తలు రమణమ్మ, జయలక్ష్మి, సిఐటియు నాయకుడు అమీర్‌బాషా, సివిల్ సప్లై ముఠా నాయకులు నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



దర్శిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

త్రిపురాంతకం : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రఘురాం, లాబాను, వైటి. ఆంజనేయులు, ఎఐటియుసి నాయకులు శ్రీనివాసులు, జ్యోతి, సుశీల, నాగమ్మ, మరియమ్మ, నాగ రాజకుమారి, చెన్నకేశవులు, సుబ్బారావు, గాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దర్శి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తాండవ రంగారావు, షేక్ బాషా, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బాషా, ఉప్పు నారాయణ, గర్నిపూడి జాన్‌సామ్యేల్, గోగు వెంకయ్య, అంగన్‌వాడీ, ఆశా, క్లాప్ మిత్ర నాయకులు, ఎల్ఐసి, సివిల్ సప్లై, నాయకులు జయమ్మ, తిరపతమ్మ, సుశీల, మాధవిలత, లక్ష్మీ, ఆలూరి ఇస్రాయిల్, పోరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, అంజిబాబు, మల్లేశ్వరి పాల్గొన్నారు.



కొండపిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

తాళ్లూరు : సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారావు, వెంకటరత్నం, సుసన్న, సిఐటియు నాయకుడు బోడపాటి హనుమంతరావు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొండపి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్,రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెజి. మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, ఐఎఫ్‌టియు మండల నాయకుడు వై. చంద్రశేఖర రావు, ఆంధ్ర ప్రగతిశీల మహిళా జిల్లా నాయకులు భారతి, ఐఎఫ్‌టుయు నాయకులు కృష్ణ , సిఐటియు మండల నాయకులు గడ్డం వందనం, వై.రూబెన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పున్నమ్మ,ఆదిలక్ష్మి, నిర్మల,సరళ, సుజాత ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, రవణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పారాబత్తిని శ్రీనివాసరావు, అంగలకుర్తి బ్రహ్మయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు మల్లెల చినపేతురు, రైతు సంఘం జిల్లా నాయకులు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వై. రూబెన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరికల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా నాయకుడు తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ నాయకుడు డి. పుల్లయ్య, సిఐటియు కన్వీనర్ అబ్రహం, కో కన్వీనర్ తిరుపతయ్య, ఎఐటియుసి నాయకులు జోసఫ్, జరీనా, భూతపాటి అమత రాజు, కొర్రపాటి ఏబు కొండే పోగు ప్రవీణ్ చేవూరి సుబ్బారాయుడు, కె. రాజేశ్వరి, సరళా దేవి, భారతి, మంజు వాణి, కుమార్, జ్యోతి, పద్మ , రాజేశ్వరి,న కేరిబాబు శేఖర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు సమ్మిడిపోగు సుధాకర్, దమ్ము రంగనాథ్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



గిద్దలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

కంభం : దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా సిఐటియు నాయకుడు దానం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ అన్వర్, నాయకులు దానం, ఆశా వర్కర్స్ జైనాబి ,రాజేశ్వరి, మిడ్ డే మిల్స్ వర్కర్స్ లక్ష్మి, కితుర, ఉమా నాగలక్ష్మి, విఒఎలు కాశీ రత్నమ్మ, శ్రీలక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ రోశయ్య, నాసర్‌వలి, మహబూబ్ బాషా, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు మస్తాన్ వలి, కుద్దూస్, దుబాయ్ కాసిం, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు: దేశవ్యాప్తి సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. బాలకోటయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలను ,హక్కులను కాలరాసే కార్మిక కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు యూనియన్ నాయకులు డి స్వర్ణ, మున్నా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి. విశ్రాంతమ్మ, నూర్జహాన్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు మురళి, ముఠా కార్మిక సంఘం నాయకులు శ్రీను, విఒఎ సంఘం నాయకులు నాగలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నాయకులు కుమారి,లక్ష్మీదేవి, మెప్మా ఆర్‌పి యూనియన్ నాయకులు సాయి లక్ష్మి, రుతమ్మ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు మేరీ, సమీరా, సిఐటియు నాయకులు బి. నర్సింహులు, బి.పూర్ణ, టి.ఆవులయ్య, గిరి పాల్గొన్నారు.ఔ

కనిగిరి : కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు పిసి.కేశవరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ విదేశీ పెట్టుబడు దారుల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోర్స్ తెచ్చిందన్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి.తిప్పారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌కె.బషీరా, శాంత కుమారి, ప్రసన్న, ఏడుకొండలు, నరేంద్ర, టోపీవలి, యు.పిచ్చయ్య, అచ్చమ్మ, రామసుబ్బులు, పాండు తదితరులు పాల్గొన్నారు.



తర్లుపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

రాచర్ల : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వివిధ రంగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దమ్ము థామస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడ్స్‌ను తెచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రామ కష్ణమాచార్యులు, సిఐటియు నాయకులు జి. పాపయ్య ,ఎం.బసవయ్య, డివిఎన్. మూర్తి ,అంగన్‌వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, వరలక్ష్మి, రమణమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సంతోషి, కుమారి, రంగమ్మ, రత్నకుమారి పాల్గొన్నారు.

పొదిలి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో సిఐటియు మండల కార్యదర్శి బండి కోటేశ్వరరావు, ఎపీ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎం. శోభారాణి, బి. ఎల్లమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కెవి.నరసింహం, డి. సుబ్బయ్య, జి.నాగేశ్వరరావు, హమాలి యూనియన్ నాయకులు శేషయ్య ,ప్రసాద్, వెంకటయ్య పాల్గొన్నారు.

పెద్దారవీడు : ప్రధాని నరేంద్రమోడీ కార్మికుల కడుపుకొట్టేలా వ్యవహరిస్తున్నారని సిఐటియు నాయకులు చెన్నకేశవులు, ఏనుగుల సురేష్ విమర్శించారు. ఎందరో ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులు సాధించుకుంటే... కార్పొరేట్‌కు ఊడిగం చేస్తున్న ఎన్‌డిఎ పాలకులు స్వార్థపూరితమైన ఆలోచనలతో కార్మికుల హక్కులకు భంగం కలిగించేందుకు పూనుకోవడం క్షమించరాని నేరమన్నారు. కార్మిక లోకం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన పెద్దారవీడులోని మండల కార్యాలయాల సముదాయం నుండి బస్టాండు వరకు బుధవారం ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ తరపున వెన్నా శ్రీనివాసరెడ్డి, అల్లు వీరారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



పెద్దదోర్నాలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు



త్రిపురాంతకంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



కనిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సార్వత్రిక సమ్మె సందర్భంగా నిరసన ర్యాలీలు



బాపట్ల పట్టణంలో భారీ కార్మిక ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోట్స్ తీసుకురావడానికి నిరసనగా సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు భాగస్వాములు అయ్యారు. మున్సిపల్ కార్యాలయం నుండి జిబిసి రోడ్డు, రథం బజారు ద్వారా అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలి నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, ఎఐటియుసి నాయకులు సింగరకొండ, సిఐటియు నాయకులు కె శరత్, బి తిరుమలరెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజబెత్, గీత, కృష్ణవేణి, రాహేలు, రత్నం, బుచ్చిరాజు, హరిబాబు, లక్ష్మణ్, నిరంజన్ పాల్గొన్నారు.


పంగులూరులో మానవహారంగా సిఐటియు కార్యకర్తలు

పంగులూరు : స్టేట్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, ఉన్నత పాఠశాల, ఎంపిడిఒ, తహశీల్దారు, వెలుగు, ఉపాధి హామీ కార్యాలయం, సచివాలయం, గృహ నిర్మాణ శాఖ మొదలైన ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటిని మూసివేశారు. ఎంపిడిఒ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు, తలుపనేని రామారావు, రాయిని వినోద్ బాబు, సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, రామచంద్ర రాజు, సుబ్బరాజు, లక్ష్మణ్ రాజు, టి సుబ్బారావు, ఆదం సాహెబ్, కయ్యాల ఇశ్రాయేలు, ఎస్ మహేష్, డి ఆదిశేషం రాజు, వరలక్ష్మి, స్వర్ణలత, రజిని, సరోజినీ, భువనేశ్వరి, పద్మ, బుల్లెమ్మాయి, సుజాత, లక్ష్మి, మణి, సుబ్బయమ్మ, సువార్త, శాంతి, నాగమణి, లక్ష్మీరాజ్యం, అనురాధ, గాంధీ పాల్గొన్నారు.


మార్టూరులో కార్మిక ర్యాలీ దృశ్యం

మార్టూరు రూరల్ : సార్వత్రిక సమ్మెలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, పాలేపు సాంబయ్య, వీరవల్లి క్రిష్ణమూర్తి, బొడెంపూడి సూరిబాబు, శేషాద్రి, నాగేశ్వరరావు, దేవర హనుమంతరావు, సుబ్బారావు, మోహనరావు, గపూర్, ఇబ్రహీం, రాణి, శ్యామల, సుభాషిణి, అనిత పాల్గొన్నారు.

యద్దనపూడి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని యద్దనపూడి, మార్టూరు ప్రాంతీయ సిపిఎం నాయకులు వై రాంబాబు మాట్లాడారు. ప్రధాన కూడాలిలో మానవహారం ఏర్పాటు చేశారు. విఆర్‌ఏ సంఘం నాయకులు కరిముల్లా షేక్, అంగన్‌వాడి కార్యకర్తలు విజయ కుమారి, సౌభాగ్యం, సుబ్బాయమ్మ, రమా, విఆర్‌ఎలు జ్యోతి, మేరవలి పాల్గొన్నారు.



పర్చూరులో నిరసన తెలుపుతున్న కార్మికులు

పర్చూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు పెద్ద ఎత్తున ఎర్ర జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నరిశెట్టి ఆచార్యులు, బండి శంకరయ్య, ఎం డేవిడ్, బిబి చినదాసు, రాధా, శోభా, కాలేషా, కుధావన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగరం సిఐటియు నాయకులు గోపి

నగరం : దేశవ్యాప్త కార్మిక సమ్మె నిరసన తెలిపారు. తహశీల్దారు నాంచారయ్యకు వినతి పత్రం అందజేశారు. సిఐటియు సహాయ కార్యదర్శి కొప్పుల గోపి మాట్లాడారు. కార్యక్రమంలో భవన నిర్మాణం సంఘం అధ్యక్షులు ఎం చంద్రరావు, అంగన్‌వాడీ నాయకులు కె రత్నకుమారి, ఎస్ రాజ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, సుజాత, జయప్రద పాల్గొన్నారు.



వేటపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

వేటపాలెం : వివిధ రంగాల కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కె శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎన్ బాబురావు మాట్లాడారు. పంచాయతీ కార్యాలయం నుండి కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చిన్న బజార్ సెంటర్ మీదుగా రావూరి రోడ్డు, గడియార స్తంభం సెంటర్, రావూరిపేట మీదుగా ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు బి బ్రహ్మయ్య, ఎం అయ్యప్పరెడ్డి, ఆంజనేయులు, కృష్ణ, కృపమ్మ, చందు, శోభన్ బాబు, ఎ బ్యులా, పి ప్రమీల, డి బుల్లమ్మాయి, విజయలక్ష్మి, కట్టా సౌభాగ్యం, ఐఎఫ్టీయు న్యూ నాయకులు పి భూషణం బాబు, వార్తికోట సుబ్బారావు, ఎల్ రమేష్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : కేంద్ర ప్రభుత్వం దొంగచాటుగా నాలుగు నల్ల చట్టాలను అమలు చేయనుందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొమ్ము కాస్తుందని ప్రశ్నించారు. నిరసన ర్యాలి నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, కందిమల్ల రాంకోటేశ్వరావు, బొగ్గవరపు శంకర్రావు, భాను ప్రసాద్, గంగయ్య, బంగారు బాబు, ప్రసాదు, సిఐటియు నాయకులు గోవిందరాజు, నాగండ్ల సుజాత, దేవ కుమారి, అంగన్‌వాడి కార్యకర్తలు లతా, అనురాధ, జ్యోతి, భారతి, దేవమ్మ, రమాదేవి పాల్గొన్నారు.



అద్దంకిలో మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

అద్దంకి : స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి సిఐటియు, ఎఐటియుసి, ఎఐబిఇఒ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి పట్టణంలో కార్మికులు బారులు తీరారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణంలో ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయి. సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, బుద్ధదేవ ట్రస్ట్ బాధ్యులు బాబురావు, ఎఐబిఇ యూనియన్ నాయకులు జె వివేక మాట్లాడారు. ఎఐబిఈఎ నాయకులు మాధవిలత, దివాకర్, ఎస్‌డబ్ల్యూఎఫ్, మునిసిపల్ వర్కర్స్, అంగనవాడి, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


నిజాంపట్నంలో కార్మికుల నిరసన, మానవహారం

నిజాంపట్నం : తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. సిఐటియు కన్వీనర్ చెన్ను ప్రహ్లాదుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉష మాట్లాడారు. సమ్మకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు ఎన్ శివశంకర్ సఘీబావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు, ఆశ, అంగన్వాడి, ఆటో వర్కర్స్ నాయకులు పీతా సురేష్, శకుంతల, వరలక్ష్మి, గాయత్రి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ముండ్లమూరు : దేశవ్యాప్త సార్వత్రక సమ్మె విజయవంతం చేశారు. తహశీల్దారు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడారు.


ముండ్లమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు ఉమా, ఎం జ్యోతి, ఎ రమణకుమారి, పి గాయత్రి, ఎం చిన్నమ్మాయి, కె తిరుపతమ్మ, పోస్టల్ నాయకులు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు జి శ్రీనివాసరావు, రవి, నాగరాజు, రైతు సంఘం కార్యదర్శి పంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమయ్య, వెంకటేశ్వర్లు, పి సుబ్బారావు, బి లక్ష్మీనారాయణ, వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


యద్దనపూడిలో మానవ హారం, నిరసనలో కార్మికులు


ఇంకొల్లులో కార్మికుల నిరసన ప్రదర్శన


షాపులు తనిఖీ చేస్తున్న ఎస్ఐ జివి చౌదరి

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

షాపుల్లో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్టు తెలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జివి చౌదరి హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్‌లో భాగంగా బుధవారం పాఠశాలల సమీపంలోని షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా, మత్తు పానీయాలు, ముత్తు పదార్థాలు వంటివి అమ్మకూడదని చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని చెప్పారు. విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీకృష్ణ సేవ కమిటీ సభ్యులు

వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

పట్టణంలోని ఆశ్రయ వృద్ధులు ఆశ్రమంలోని 25 మంది వృద్ధులకు చీరలు ,దుప్పట్లు పంపిణీ చేశారు. గురూజీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి 55వ జన్మదినం సందర్భంగా కార్యక్రమంలో నిర్వహించినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీకృష్ణ సేవా సంస్థాన్ కమిటీ సభ్యులు, శిష్య బృందం కర్రి రాజేష్, అనుకోజు ఉమ, గట్టు సారథి, తులసి భువనేశ్వరరావు, కృష్ణంశెట్టి రమేష్ బాబు, కంచనపల్లి శ్రీనివాసరావు, కొల్లా రాజేశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.


రేషన్ బియ్యం స్వాదీనం చేసుకున్న అధికారులు

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కర్లపాలెం

అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యంను సివిల్ సప్లై డిప్యుటీ తహశీల్దారు ఫణి కుమార్ తెలిపారు. మండలంలోని పాత నందయపాలెం పంచాయతీ పరిధిలోని ఓ వ్యక్తి వద్ద మూడు క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని తగు భద్రత నిమిత్తం కర్లపాలెంలోని రేషన్ షాప్ నెంబర్ 37 డీలర్ పిట్ల అమర్ నాద్‌రెడ్డి వద్ద ఉంచినట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతినెల 1 నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8 నుండి 12 వరకు, సాయంత్రం 4 నుండి 8 వరకు షాపు తెరిచి ఉంచాలని అన్నారు.

నల్లమడ డ్రెయిన్‌లో యువకుడు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని కప్పల వారిపాలెం వద్ద నల్లమల డ్రెయిన్ లో గుర్తు తెలియని యువకుడి మృతదేహం కొట్టుకొచ్చినట్లు గ్రామస్తులు పోలీసులకు బుధవారం సమాచారం అందించారు. రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు కాలువలో కొట్టుకొచ్చిన మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు 25ఏళ్ళ నుండి 30 ఏళ్ల మధ్య ఉండొచ్చని తెలిపారు. మృతి చెందిన యువకుడి ఆచూకి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
గురువారం 10 జులై 2025

'ఖరీఫ్' పంటలకు బీమా చేయించాలి



మాట్లాడుతున్న అద్దంకి ఎడిఎ బి ఎఫ్రాయం

ప్రజాశక్తి - అద్దంకి

అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని ఎడిఎ బి ఎఫ్రాయిం తెలిపారు. మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అన్ని అర్హతలు ఉండి లిస్టులో పేరు లేని రైతులు ఈ నెల 13లోపు నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ, విఎఎ అనూష, ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండలంలో పత్తి, కంది, మిరప, వరి పంటలు సాగు చేసే రైతులు తమ పంటలకు బీమా చేయించాలని వ్యవసాయ అధికారి షేక్ సైదా తెలిపారు. మండలంలోని పత్తేపురం, బండివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రకాష్, ఎఇఒ మాధురి పాల్గొన్నారు.

నగరం : వ్యవసాయ అధికారి వి రమేష్ బాబు మాట్లాడుతు మండలంలోని మంత్రిపాలెం, అల్లపర్రు పంచాయితీల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, విఎఎ ఎం ప్రియాంక, జి బేబీ, వసంత, ఎస్ఒ ఎన్ రవిచంద్రవర్మ పాల్గొన్నారు.

వేటపాలెం : ఆకుకూరలు, కాయగూరలు సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఎఒ ఎం సరిత సూచించారు. మండలంలోని రామన్నపేట, వేటపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

కొల్లూరు : మండలంలోని జువ్వలపాలెం, కిష్కింద పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ వి నరేంద్రబాబు రైతులతో మాట్లాడారు. కౌలు గుర్తింపు కార్డులు పొందిన రైతులు జెఎల్‌జి గ్రూపులుగా ఏర్పడి బ్యాంకుల నుండి పంట రుణాలు పొందుటకు వినియోగించుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న కొల్లూరు ఎఒ నరేంద్రబాబు



మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపిడిఒ రాజేష్ బాబు

చెట్లే అభివృద్ధికి మెట్లు

ప్రజాశక్తి - వేటపాలెం

చెట్లే అభివృద్ధికి మెట్లని ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం ఎస్‌డబ్ల్యూ ఫ్ షెడ్ నందు మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యత ఉంటుందని అన్నారు. తడి, పొడి చెత్తపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కీర్తి పూర్ణచంద్రరావు, సచివాలయ సెక్రెటరీ కె వినయ్ పాల్గొన్నారు.



శిక్షణ సందర్భంగా జెండా వందనం చేస్తున్న బిఎల్‌ఒలు

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బిఎల్‌ఓలకు తహాశీల్దారు కార్యాలయంలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు శిక్షకులు ఎఎస్ఒ జె శ్రీమన్నారాయణ తెలిపారు. ఓటర్లకు సంబంధించి విస్తృతమైన పునర్ విమర్శ కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాపై సర్వే నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఇఆర్ఓ లావన్న, తహాశీల్దారు బ్రహ్మయ్య, ఎలక్షన్ డిటి మాధవిలత, డిటి సుధారాణి పాల్గొన్నారు.



గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతి చెందిన వ్యక్తి

వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మెదరమెట్ల

మేదరమెట్ల నుండి గుంటూరు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని అదే వైపు వెళుతున్న తుఫాన్ బుధవారం వేకువ జామున ఢీ కొనటంతో ఎం మోషే (40) అక్కడే మృతిచెందారు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రభాకరరావు' విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర శాసన సభ స్పీకర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి, మూడు పర్యాయాలు బాపట్ల శాసన సభ్యునిగా పనిచేసిన కోన ప్రభాకరరావు విగ్రహాన్ని తొలగించిన ప్రదేశంలోనే పాత బస్టాండ్ వద్ద డివైడర్‌పై తిరిగి ఏర్పాటు చేయాలని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి కోరారు. తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రానికి, దేశానికి ప్రభాకరరావు చేసిన సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణానికి త్రాగునీరు అందించిన ఘనత ప్రభాకరరావుకే దక్కుతుందని అన్నారు. చేపట్టిన పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేశారని అన్నారు. పాండిచ్చేరి, మహారాష్ట్ర, సిక్కిం రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేశారని అన్నారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహాన్ని రహదారి విస్తరణ సందర్భంగా తొలగించారని, తిరిగి ఏర్పాటు చేస్తామని ఆ రోజు తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఆ తీర్మానం అమలుకు నోచుకోలేదని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా నైనా అధికారులు ఆయన విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని కోరారు. సుప్రీంకోర్టు సైతం డివైడర్లపై విగ్రహాలు పెట్టుకోవచ్చనే సూచన చేసిందని అన్నారు. ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావడంలేదని అన్నారు. కొత్తగా పెట్టమని అడగడం లేదని అన్నారు. కోనా ప్రభాకరరావు విగ్రహంతోపాటు ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు, గుర్రం జాషువా విగ్రహాలను కూడా తొలగించి మూలన పెట్టేశారని అన్నారు. వాటినీ తొలగించిన స్థానాల్లోనే తిరిగి ఏర్పాటు చేస్తామని అన్నారని, ఇప్పటి వరకు పట్టించుకోలేదని అన్నారు. నేడు జరిగే కోనా ప్రభాకరరావు జయంతికి కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంకమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ కోన రఘుపతి

భారత పద్మ ప్రతిభ అవార్డుకు మురళీమోహన్ ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మనం ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 11న హైదరాబాదులో జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్‌కు భారత పద్మ ప్రతిభ అవార్డు ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఇటీవల ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ స్థాపించి గ్రంథాలయంలో నిరుద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా, విద్యార్థినీ, విద్యార్థులకు, రిసోర్స్ పర్సన్‌గా, ఉపాధ్యాయులకు సిపిఎస్ ఉద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. హెచ్ఎం కర్రా అరుణ కుమారి, ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు, కె కుటుంబరావు, పంతగాని ఏస్టేట్ బాబు, శివరామకృష్ణ, వెంకటస్వామి, శైలజ, ఆషా, లత, పోతురాజు అభినందించారు.



మురళీమోహన్

అసంపూర్తిగా సచివాలయ భవనం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామ సచివాలయం భవన నిర్మాణ పనులు ప్రారంభించి ఐదేళ్లు దాటినా పూర్తికాలేదు. భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సచివాలయానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కానీ నేటికీ సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో సచివాలయానికి కేటాయించిన సిబ్బంది, స్థానిక పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తున్నారు. కనీసం సమావేశాలు నిర్వహించు కోవాలన్నా సరైన సదుపాయాలు పంచాయతీ కార్యాలయంలో లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనం ఎప్పుడు పూర్తవుతుందోనని సిబ్బంది ఎదురు చూస్తు న్నారు. గ్రామంలో మూడు వేల మంది ప్రజలకుపైగా నివసిస్తున్నారు. ప్రతిరోజు ఏదో ఒక సమస్యపై ప్రజలు పంచాయతీ కార్యాలయానికి వెలుతుంటారు. సమస్య లపై వచ్చిన వారికి కూర్చోవడానికి సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరుతున్నారు.



అసంపూర్తిగా సచివాలయ భవనం



ఏలూరికి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

వైద్యశాల నిర్మాణం పూర్తి చేయించాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరులో హెూమియో వైద్యశాల నిర్మాణానికి కృషి చేయాలని డాక్టర్ డి చంద్రశేఖర్ టిడిపి గ్రామ అధ్యక్షులు మువ్వ ఆంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కోరారు. బుధవారం వినతి పత్రం అందజేశారు. రూ.10 లక్షలు జడ్పీ నిధులు మంజూరు చేశారని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగా అరటి మొక్క అందజేశారు. ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ మరో మూడు నెలల్లో వైద్యశాల నిర్మాణ పనులు పూర్తి అవ్వాలని ఇంజనీర్, కాంట్రాక్టర్‌కు సూచించారు.



తనిఖీ చేస్తునన తూనికలు, కొలతల అధికారి

తూనికల శాఖ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - నగరం

మండలకేంద్రంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో వ్యాపార సముదాయాలు, ప్రతి మంగళవారం నిర్వహించే కూరగాయల మార్కెట్లలో తూనికల పరికరాలు పరిశీలించారు. వినియోగదారులను మోసం చేయకూడదని చెప్పారు. తూనికల్లో ఎలాంటి తేడాలు ఉండకుండా ఉండేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ తూనికల యంత్రాలకు సంబంధించి ప్రతీ ఏటా పొందాల్సిన గుర్తింపు కార్డులు, అధికారిక ముద్రలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా తూనికల శాఖ అధికారి రామదాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో తూనికల పరికరాలపై తనిఖీలు నిర్వహించి ప్రజలకు న్యాయం జరుగేలా చూస్తామని అన్నారు.

మూగజీవాలకు రక్షణ కరువు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం పార్వతీపురం రోడ్డు ఇటుకల బట్టిల సమీపంలో విద్యుత్ ఘాతానికి రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పరిటాల శ్రీరామమూర్తికి చెందిన పాడి గేదెలు ఉదయమే పశుగ్రాసానికి వెళ్లిన సమయంలో అప్పటికే పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్తు వైర్లు తగిలి గేదెలు విద్యుత్ షాక్‌కు గురయ్యాయి. మూగజీవాలు గ్రాసం మేస్తున్న సమయంలో విద్యుత్ వైరు తగలడంతో అక్కడికక్కడే పాడిగేదెల మృతి చెందాయని రైతు పరిటాల శ్రీరామమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమా లేదా రైతులు నిర్లక్ష్యమాని ప్రశ్నిస్తున్నారు. పొలాల్లో విద్యుత్తు వైర్లు చేతికందేలా ఉన్నప్పటికీ సంబంధిత లైన్మెన్లు పట్టినట్లు వ్యవహరించడం, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గేదెల స్థానంలో మనుషులు ఉంటే పరిస్థితి ఏమిటని ప్రజలు వాపోతున్నారు. మృతి చెందిన పాడి గేదెలు సుమారు రూ.2లక్షల విలువ ఉంటుందని చెబుతున్నారు. సంబంధందిత పాడి రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు వైసిపి కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి - పర్చూరు

ఈనెల 10న స్థానిక అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో వైసీపీ కార్యకర్తల సమావేశం జరుగుతుందని వైసిపి మండల కన్వీనర్ కఠారి అప్పారావు బుధవారం తెలిపారు. వైసిపి ఇంచార్జి గాదె మధుసూదనరెడ్డి హాజరు అవుతారని తెలిపారు.

లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకూ ఉద్యమం

కార్మిక సంఘం నేతల హెచ్చరిక



ఒంగోలులో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కార్మికులకు శరాఘాతంగా పరిణమించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేసేంత వరకూ ఉద్యమం కొనసాగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్, వామపక్ష పార్టీలు, రైతు, కూలీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఆర్‌టిసి డిపో వద్ద నుంచి అద్దంకి బస్ స్టాండ్ ,మస్తాన్ దర్గా, ట్రంకు రోడ్డు ,చర్చి సెంటర్ మీదుగా ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకష్ణ, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ, ,విదేశీపెట్టుబడి దారుల ప్రయోజనం కోసం బ్రిటిష్ కాలంలో సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేయడం అత్యంత దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. కార్మిక చట్టాల స్థానంలో ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించేదిగా, కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చేదిగా రూపొందించినట్లు తెలిపారు. కార్మికులను కట్టిబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. కొండారెడ్డి,చీకటి శ్రీనివాసరావు ,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్త కోట వెంకటేశ్వర్లు ,ఐఎఫ్‌టియు నాయకుడు ఎంఎస్.సాయి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా జిల్లాలో సంక్షోభంలో ఉన్న గ్రానైట్, డిజైన్ స్లేట్లు ఇతర పరిశ్రమలకు రాయితీ ఇవ్వాలన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలు, ఈ సమ్మెకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఇందులో లేబర్ కోడ్స్ ప్రధాన సమస్య అని,లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు కార్పొరేట్ శక్తుల బానిసలుగా పని చేసే పరిస్థితి దాపురిస్తుందన్నారు. కిసాన్ మోర్చ కన్వీనర్ చుండూరు రంగారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ సోమనాథ్ కమిషనర్ సిఫారసు కు అనుగుణంగా పంటకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి , ఎపి మెడికల్ యూనియన్ ఒంగోలు బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, కష్ణమోహన్, స్కీం వర్కర్స్ అంగనవాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ,పట్టణ ఆర్‌పి రాజలక్ష్మి ,ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు మేరీ, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజేష్,రత్నాకర్, ఏపీజీబీ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ శ్రీనివాసరావు, కె. రమణయ్య, వంశీ ,ఎల్‌ఐసి ఎంప్లాయీస్ ఒంగోలు బ్రాంచ్ కార్యదర్శి పారా శ్రీనివాసరావు మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వరరావు ,ఎలక్ట్రిసిటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జివి. రాగయ్య ,బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ జిల్లా నాయకులు బాబూరావు ,వెంకయ్య, సిఐటియు ఒంగోలు నగర నాయకులు జి.రమేష్, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు ,ఎఐటియుసి నాయకులు సుభాన్ నాయుడు, సలార్ ,బేవరేజ్ ముఠా రాష్ట్ర నాయకులు లోకేష్, ఏపీ మెడికల్ ట్రిప్స్ యూనియన్ ఒంగోలు బ్రాంచ్ నాయకులు జె ఉదయ్ కిరణ్, ఆర్ ఆంజనేయులు, గోపి,రాము ,వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు, టి విజయ, జి నరసింహ, ఎల్‌ఐసి ఏజెంట్లు జిల్లా నాయకులు బి, వెంకట్రావు , సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, ఎఐటియుసి నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు లలిత కుమారి ,సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకుడు పి.సాగర్ ,లేబర్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి సుందరం , పెన్షనర్ యూనియన్ నాయకులు రాంబాబు, శేషయ్య, బివి.రావు, రైత సంఘం నాయకులు పెంట్యాల హనుమంతరావు, జె.జయంత్ బాబు, ఆర్‌టిసి నాయకులు హరిబాబు ,సుబ్బారావు ,రవి బిఎస్ఎన్ఎల్ నాయకులు రామారావు, పోస్టల్ నాయకుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మార్కాపురం : మార్కాపురం పట్టణంలో సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సిఐటియు-ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈ సమ్మెలో పలు యూనియన్‌లకు చెందిన ఉద్యోగులు, కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఆటో కార్మికులు, ముఠా కార్మికులతో పాటు ఇతర రంగాల్లో పని చేస్తున్న కార్మికులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకురావడం జరిగిందని, దాంతో కార్మికుల హక్కులకు భంగం కలిగే ప్రమాదం పొంచివుందని అవగాహన కల్పిస్తూ పట్టణంలో ప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి.రూబెన్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు అందె నాసరయ్య నాయకత్వం వహించారు. ముగింపు సందర్భంగా కంభం సెంటరులో కార్మిక సంఘాల నాయకులు అందె నాసరయ్య, రూబెన్ మాట్లాడారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. 8 గంటల పని విధానంలో మార్పు తీసుకొచ్చి 12 గంటల చేయడాన్ని వారు వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు షేక్ ఖాశిం, సిఐటియు నాయకులు కె.సుబ్బరాయుడు, మహబూబ్‌బాష, కొండయ్య, అంగన్‌వాడీల ప్రతినిధులు ప్రభావతి, రమా, ఆశాబి తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు భేటీ అయ్యారు.ఉండవల్లి లోని సిఎం స్వగహంలో ముఖ్యమంత్రిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నియోజకవర్గంలో చేపట్టిన పార్టీ కార్యక్రమాలు, సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమ ప్రగతి గురించి సిఎంకు వివరించారు. ఒంగోలు నియోజకవర్గంలో మిగిలిపోయిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎంను ఎమ్మెల్యే దామచర్ల కోరారు. ఈ విషయమై సిఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

11న వైసిపి విస్తృతసాయి సమావేశం

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని సాయి సీతారామ కళ్యాణ మండపంలో 11న వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఎసి సభ్యుడు, మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ- మోసం గ్యారంటీ, నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశానికి మండల పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెసిఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు నజీర్, దివి పిచ్చయ్య చౌదరి, నారాయణ, రాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్.గోపాల కష్ణ తెలిపారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్‌టిఆర్ వైద్య సేవల కౌంటర్, రోగుల రిజిస్ట్రేషన్ రికార్డ్స్, క్యాజువాలిటీ రూమ్స్, అత్యవసర సేవా విభాగం, మెడిసన్ స్టోరేజి విభాగం, ల్యాబ్‌ను సందర్శించి సంబందిత రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలిస్తూ పనిచేస్తున్న డాక్టర్స్, సిబ్బందిని పేరుపేరున పిలిచి విధుల్లో వున్నారా లేదా అని ఆరా తీశారు. ఆసుపత్రిలో మూమెంట్ రిజిస్టర్ నిర్వహణ చేయకపోవడంపై అసంతప్తిని వ్యక్తం చేశారు. కచ్చితంగా రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. డాక్టర్స్, సిబ్బంది డ్యూటీ చార్ట్ ను కచ్చితంగా ప్రదర్శించాలని ఆదేశించారు. డెలివరీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ మే, జూన్ మాసాల్లో ఎన్ని డెలివరీలు జరిగాయి, వైరల్ ఫీవర్ ఏమైనా నమోదు అయ్యాయా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మేలో 6 డెలివరీ లు, జూన్‌లో రెండు డెలివరీ లు జరిగాయని, వైరల్ ఫీవర్ ఏమీ నమోదు కాలేదని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మి ప్రసన్న, మద్దిపాడు తహశీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఒ జ్యోతి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అన్వేష్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ

ఉపాధ్యాయుడు లక్ష్మీ నారాయణకు సన్మానం

ప్రజాశక్తి-కొండపి : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన వ్యక్తి చందులూరి లక్ష్మీనారాయణ అని ఎంఇఒలు సురేఖ, రామారావు తెలిపారు. కొండపిలోనిగుడిపల్లి చందు కళ్యాణ మండపంలో లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ సభ, సభను, సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షుడు సురేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మాలకొండయ్య, వీరయ్య మల్లికార్జునరావు, చంద్రశేఖర్, ఎపిటిఎఫ్ నాయకులు హనుమంతరావు, రామకోటు, బిటిఎ నాయకుడు శివప్రసాద్, ఎపిటిఎఫ్ 1938 నాయకుడు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా కీలకం : ఎస్‌పి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణలో డ్రోన్ల ద్వారా నిఘా కీలకమని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 6 డ్రోన్లను దాతలు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్‌పి చేతుల మీదుగా పోలీస్ అధికారులకు అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, నిఘా, విపత్తుల నిర్వహణ కోసం సామాజిక బాధ్యతతో, సేవా దకృథంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 3 డ్రోన్లను దాతలు పోలీస్ శాఖకు బహూకరించారు. పోలీస్ శాఖ తరఫున దాతలను ఎస్‌పి ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేసి కతజ్ఞతలు తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌కు రాఘవేంద్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తరఫున కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకష్ణారెడ్డి ఓ డ్రోన్, నిజాంపట్నంలోని ఎబిఎడిఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు బ్లూ పెర్ల్ మెరైన్ కంపెనీలు సంయుక్తంగా ఓడ్రోన్‌ను బహూకరించారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు రేపల్లెలోని డిపిఎస్ ఫుడ్స్ వారు ఓ డ్రోన్, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు కొల్లూరు మండలం జువ్వలపాలెంకు చెందిన వేములపల్లి రవికిరణ్ ఒక డ్రోన్, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెరుకుపల్లి మండలంలోని ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్ వారు ఒక డ్రోన్, వేమూరు పోలీస్ స్టేషన్‌కు హైదరాబాద్‌కు చెందిన యోషిత హౌసింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఓ డ్రోన్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు, రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు, వేమూరు సిఐ ఆంజనేయులు, నిజాంపట్నం, భట్టిప్రోలు, వేమూరు, చెరుకుపల్లి ఎస్‌ఐలు దాతలు పాల్గొన్నారు.